## ఇంటర్‌లో రెసోనెన్స్ ప్రభంజనం

టాప్ 10లో 780 మంది విద్యార్థులు




**ప్రజాపక్షం/బంజారాహిల్స్:** ఇంటర్ పబ్లిక్ పరీక్షలు2026 ఫలితాలలో రెసోనెన్స్ జూనియర్ కళాశాలలు ప్రభంజనం సృష్టించాయి. అకడమిక్ క్రమశిక్షణ, అధ్యాపకుల కృషితో ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. ముఖ్యంగా స్టేట్‌టాప్5లో 345, టాప్ 10లో 780 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ, ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని కొనియాడారు.

## 5వ, 6వ షెడ్యూల్ అమలు చేయాలి



**ప్రజాపక్షం/ఫలక్‌నుమా:** రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూల్ అమలు చేయాలని రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షుడు ఎం.ధర్మనాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫలక్‌నుమాలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్‌కుమార్ నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంగోత్ కృష్ణా నాయక్, శ్రీను, కుమార్, ప్రవీణ్, నరేష్, సంగీత, సవిత తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అండ్ అలైవ్




**ప్రజాపక్షం/చాంద్రాయణగుట్ట:** ఏప్రిల్ 13 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న అరైవ్ అండ్ అలైవ్ ప్రచారంలో భాగంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ మేరకు ఎస్ఐ రాంబాబు, బాలాపూర్ ఎల్ అండ్ సీఐ సుధాకర్,చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ సీఐ దాస్ తమ సిబ్బందితో కలిసి బాలాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక ప్రజలతో రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు.

## రహదారి మూసివేయడంతో సమస్యలు



**ప్రజాపక్షం/చార్మినార్:** ఛత్రినాకా టీ జంక్షన్ నుంచి ఉప్పుగూడా రైల్వేస్టేషన్ ప్రధాన రహదారి హఠాత్తుగా మూసివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూపించకుండా రహదారిని పనుల నిమిత్తం మూసివేయడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రానున్న 30 రోజుల పాటు రహదారి మూసివేస్తామని అధికారులు ఆలస్యంగా తెలపడంతో... ప్రజలు స్థానిక అధికారులు, కాంట్రాక్టర్ పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నగర గ్రంథాలయంలో



**ప్రజాపక్షం/చిక్కడపల్లి:** నగర గ్రంథాలయ సంస్థలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించడమైనది. కార్యక్రమానికి హైద్రాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హైద్రాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ, నగర గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహేశ్వర్‌కు సత్కారం



**ప్రజాపక్షం/చిక్కడపల్లి:** కవిత్వం సమాజ ప్రయోజనకారి కావాలని బిసి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. విద్యానగర్‌లోని జాతీయ బిసి భవన్‌లో డా.పాండాల మహేశ్వర్ రచించిన మానవ సంతుష్టులు అనే పుస్తకాన్ని ఆర్.కృష్ణయ్య, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డా. నాళేశ్వరం ఆవిష్కరణ చేశారు. తెలంగాణ కవుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సుతారపు వెంకటనారాయణ అధ్యక్షత వహించగా, సంఘం సభ్యులు డా.ఎం. నాగేశ్వర్‌రావు, అనుముల ప్రభాకరాచారి, మధు, పున్న విజయలక్ష్మి, దొడ్ల విజయ, బ్రహ్మాచారి, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రులు రామకృష్ణ, చంద్రమౌళి, రఘుశ్రీ, బొడ్డోజు మల్లికార్జునాచారి, శోభాదేశాపాండే, కోదాటి అరుణ, డా.విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడమే...

# అంబేద్కర్‌కు మనం ఇచ్చే నివాళి



### సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్

**ప్రజాపక్షం/హిమాయత్‌నగర్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హిమాయత్‌నగర్ వై జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ, అంబేద్కర్ భారతదేశాన్ని సామాజిక పరిస్థితులను లోతుగా సమగ్రంగా విశ్లేషణ చేసి భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశ ప్రజలకు కావాల్సిన హక్కులు, అధికారాలు, పరిపాలన పరమైన చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన వ్యవస్థ నిర్మాణం కోసం ప్రజల మధ్యల మానవ సంబంధాల కోసం మెరుగైన సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగం రూపకల్పన జరిగిందని కొనియాడారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ సర్కార్ సామ్యవాదం, లౌకికవాదం రాష్ట్రాల హక్కులు, సామాజిక న్యాయం, భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పులు ఆందోళనకరం అన్నారు.ప్రతి మనిషికి ఒక ఓటు.. ఆ ఓటుకు ఒక విలువని అంబేద్కర్ తెలిపారని.. అయితే కుల, మత, భాషా, లింగ, పేద, ధనిక, వివక్ష లేకుండా భారతదేశంలో వయోజనులందరికీ ఓటు హక్కు ఉండాలని ఆయన కోరారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటు గుర్తింపు విషయంలో ఎస్ఐఆర్ నిర్వహించి కోట్లాదిమంది ప్రజల ఓటు హక్కును తొలగించడం జరిగిందన్నారు.ఈ విషయంలో సుప్రీంకోర్టు ఓటు హక్కు జీవించే హక్కుతో సమానం కాదని వ్యాఖ్యానించటం సరికాదు. సుప్రీంకోర్టు ఈ మధ్యకాలంలో దళిత క్రైస్తవ విషయంలో ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ దేశంలో దళితులు ఏ మతంలోకి పోయినప్పటికీ అణచివేత, అవమానాలు, వివక్ష కొనసాగుతున్నాయని.. సమానత్వం లేదని.. ఈ విషయాన్ని సుప్రీం కోర్టు పరిగణలోకి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం మాట్లాడుతూ... కార్మిక వ్యతిరేక నిర్ణయాలు నిలిపివేయాలన్నారు. అంబేద్కర్ కార్మిక శాఖ మంత్రిగా ఉండి అనేక హక్కులను కల్పించారని.. ఫ్యాక్టరీ గనులలో పనిచేస్తున్న మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను ఇప్పించడంతో పాటు 8 గంటల పని విధానం, ఆరోగ్య బీమా సౌకర్యం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం పోరాడి హక్కులు సాధించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి చెట్టు కింది శ్రీనివాస్, గోషామహల్ నియోజకవర్గ కన్వీనర్ గ్యార నరేష్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జేరిపోతుల కుమార్, హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ కాశన్న, బొడ్డుపల్లి కిషన్, కళ్యాణ్, జిల్లా నాయకులు రమేష్, రవీందర్ , లింగస్వామి, పద్మ, భాను, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## 'ఫిలిం టూరిజం అభివృద్ధికి కృషి'



**ప్రజాపక్షం / హిమాయత్‌నగర్ :** ఫిలిం టూరిజం అభివృద్ధికి తమవంతు శాయశక్తులా కృషిచేస్తామని ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టిపిసి) ఫిలిం టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ వింగ్ నూతన చైర్మన్ కోడె శ్రీచైతన్య, డిజిటల్ అండ్ సెలెబ్రేషన్స్ స్టేటజీ చైర్మన్ సిహెచ్ హరిలీలా ప్రసాద్ తెలిపారు. వీరి నియామకం సందర్భంగా మంగళవారం ఎఫ్‌టిపిసి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలీవుడ్ నటి అనీషా ముఖర్జీ చైతన్యకు, ప్రసాద్‌కు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దర్శకులు వి.సముద్ర మాట్లాడుతూ ఎఫ్‌టిపిసి ఇండియా నేడు దేశంలోనే కాకుండా గ్లోబల్‌లో ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావటంలో సంస్థ అధ్యక్షులు చైతన్య జంగా, కార్యదర్శి పి.వి.ఎస్ వర్మ కృషి అభినందనీయమన్నారు. ఫిలిం సమ్మిట్‌లు, ప్రమోషన్లలో, ఫిలిం టూరిజం అభివృద్ధిలో శ్రీచైతన్య, హరిలీలా ప్రసాద్ కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో బిగ్‌బాస్ షానీ, నటి సేజల్, అన్నంగి రాజశేఖర్, జి.మధుకర్, ఎం.ఈశ్వరరావు, పారిశ్రామికవేత్త స్వప్న కాస్ప, కిరణ్ బెజాడి, రామిశెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



సామాజిక న్యాయానికి పునాది వేసిన వ్యక్తి అంబేద్కర్
ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### సమాన అవకాశాలకు అంబేద్కర్ మార్గం దోహదం

**ప్రజాపక్షం / హైదరాబాద్:** సమాజంలో సమాన అవకాశాలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మార్గం దోహదపడుతుందని స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు దారా మౌనిక, దారా మహేశ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం నగరంలోని దుండిగల్‌లో దారా మహేశ్, షాపూర్‌నగర్ చింతల్‌లో దారా మౌనిక వేర్వేరుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూనే అణగారిన వర్గాల మధ్య అంబేద్కర్ చైతన్యం తీసుకొచ్చారన్నారు. బడుగు బలహీనవర్గాల పిల్లలు బాగా చదివి, ఉన్నత శిఖరాలకు చేరితేనే అంబేద్కర్ కన్న కలలు నిజమవుతాయన్నారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ బాటలో పయనించి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో సనా (చింతల్), తక్దీర్ (సుచిత్ర) తదితరులు ఉన్నారు.

**'అంబేద్కర్ ఆశయ సాధనే మా లక్ష్యం'**

**హిమాయత్‌నగర్:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనే తమ లక్ష్యమని ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ జాతీయ అధ్యక్షులు రాజు వస్తాద్, నేషనల్ సెక్రటరీ జనరల్ బి. హరికృష్ణ పిలుపునిచ్చారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారు మాట్లాడారు. అంటరానితనం, కులవివక్షకు గురైన కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నతస్థాకి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులని కొనియాడారు. కార్యక్రమంలో సొసైటీ జాతీయ ఉపాధ్యక్షులు బి.భాస్కర్, విజయ్‌కుమార్, ఆకుల సుదర్శన్, సర్వేశ్వర్, జగన్నాథం, సెక్రటరీలు రామకృష్ణ, శోభారాణి, స్వర్ణలత, జితేందర్, మురళి, గణేశ్, నరేశ్, ధర్మేంద్ర పాల్గొన్నారు.

**అంబేద్కర్ జయంతితో ఏకమైన నేతలు**

**సుల్తాన్‌బజార్:** అంబేద్కర్ జయంతి కారణంగా కాచిగూడ చౌరస్తాలో రాజకీయ హద్దుతు చెరిగిపోయాయి. అంబేద్కర్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒకే వేదికపైకి వచ్చి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు పార్టీలకు, రాజకీయాలకు అతీతమని స్పష్టం చేశారు. వేడుకల్లో బిఆర్ఎస్ యువ నాయకుడు సచిన్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

**సిటీబ్యూరో:** అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జలమండలిలో ఘనంగా నిర్వహించారు. జలమండలి ఎస్సీ అండ్ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు ఆర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్(ఆపరేషన్స్)వినోద్ భార్గవ, సీజీఎంలు ప్రభు, నాగేందర్, జీఎంలు హరిశంకర్, జలమండలి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ల నాయకులు భూమయ్య, జి.సత్యనారాయణ, శంకర్ ప్రకాష్, బీఆర్ శ్రీనివాస్, నర్సింగ్‌రావు, అశోక్, లక్ష్మినారాయణ, ఎల్లమయ్య, కార్మిక సంఘాల నాయకులు మొగుళ్ళ రాజిరెడ్డి, రాజ్‌రెడ్డి, ఇతర నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

**అంబేద్కర్ భావజాలం కేవలం చరిత్ర కాదు**

**కవాడీగూడ:** అంబేద్కర్ భావజాలం ఒక చరిత్ర కాదని.. ఒక మార్గదర్శకమని.. గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని కొనియాడారు. గాంధీనగర్ డివిజన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు దళిత మోర్చ ఆధ్వర్యంలో ఆంధ్ర కేఫ్ చౌరస్తా, అరుంధతినగర్, ఎస్ఆర్‌టి, నేతాజీనగర్ బస్తీ, ఎల్ఐసి బ్రిడ్జితోపాటు మాలబస్తిలో నిర్వహించారు.
కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, దళిత మోర్చ అధ్యక్షులు సత్యేంధర్, సాయికుమార్, బిజెపి నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్, విఎస్‌టి రాజు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి**

**ముసారాంబాగ్:** అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు ఎనలేనివని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ మహేష్ కొనియాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముసారాంబాగ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహ్మద్ షకిల్, కిషన్ సింగ్, డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్‌కు బిజెపి నేతల నివాళ్లు**

**సికింద్రాబాద్:** అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి నేతలు వెంకటేష్‌గౌడ్, మేకల కీర్తి హర్ష కిరణ్, రాచమల్ల కృష్ణమూర్తి, నాగేశ్వర్‌రెడ్డి, కనకట్ల హరి, ఆకారం రమేష్, అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, సాయిదత్తు, ఇవి నరేష్, కుమారస్వామి, సత్యనారాయణ, శ్యామ్, శ్రీనివాసరావు, కొమురయ్య, బైరి సురేష్, అమరావతి తదితరులు పాల్గొన్నారు.











### జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో..

## అంబేద్కర్‌కు ఘన నివాళులు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు చేసిన కృషి అమోఘమని కొనియాడారు. అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలని, సమానత్వం, పారదర్శకత, సేవా భావంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎన్.రవి కిరణ్, కె.సత్యానారాయణ, వెటర్నరీ సివిఓ అబ్దుల్ వఖీల్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శారద, వెంకట రమణ పాల్గొని నివాళులు అర్పించారు.

### ఎంఎస్ఎంయు ఆధ్వర్యంలో..

## అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ (ఎంఎస్ఎంయు), ఐఎన్‌టియుసి, ఎస్సి, ఎస్‌టి కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు, ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఎంఎస్ఎంయు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్, ఐఎల్ఓ గవర్నింగ్ బాడీ సభ్యులు జి. సత్యజిత్ రెడ్డి, మాజీ ఎంపి వి. హన్మంతరావు, రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, ఎంఎస్ఎంయు అదనపు ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడు కె. శివకుమార్, ఎవిఎస్ గాంధీ, ఎల్. మెర్సి, కె. రాజు, వై. యాదగిరి, జీవన్, సురేష్, పల్లవి, ఉమేష్ బాబు, సయ్యద్ ఇస్లాముద్దీన్ పాల్గొన్నారు.

## సమానత్వం, సామాజిక న్యాయం కోసం శ్రమించిన అంబేద్కర్



సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సృజన గారు కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా కమిషనర్ స్మరించుకున్నారు. ట్రాఫిక్ పోలీసులు, డెప్యూటీ కమిషనర్ సమన్వయంతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులు, హెల్మెట్ ధారణ ప్రాముఖ్యత, సీట్ బెల్ట్ వినియోగం, లేన్ క్రమశిక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలలో సురక్షితమైన డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం, సైబరాబాద్ ప్రాంతంలో సురక్షిత ప్రయాణాన్ని కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్





**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేట్, రాజకీయ పార్టీ, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో విద్యా సంస్థల్లో జరిగిన ఈ వేడుకల్లో అధికారులు, సిబ్బంది, ఎమ్మెల్యేలు, మాజీలు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆయా ప్రాంతాల కూడళ్లలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకొంటూ అంబేద్కర్ వారసుల్లా ముందుకు వెళుతామని ప్రతిజ్ఞలు





చేసారు. పలు చోట్ల ర్యాలీలు, అన్నదానాలు చేసారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు వివిఎస్ బోస్ తదితర ముఖ్య నేతలు, అధికారులు తమ ప్రసంగాల్లో అంబేద్కర్ కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలపై పోరాటం చేస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి విద్య, సమానత్వం, గౌరవం లభించే విధంగా కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే మన రాజ్యాంగం రూపొందించబడిందని, ప్రతి పౌరుడికి దీని ద్వారా సమాన హక్కులు లభిస్తున్నాయని తెలిపారు. నేటి యువత డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.




**ఇసిఐఎల్ సిపిఐ కార్యాలయంలో..** నీలంరాజశేఖర రెడ్డి భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వివిఎస్ బోస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన కొనసాగించిన సేవలను కొనియాడుతూ, సిద్దాంతాలను ముందుకు తీసుకొని వెళ్లాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జి.దామోదర్‌రెడ్డి, ధర్మేంద్ర, సత్యప్రసాద్, శంకర్‌రావు, నారా నర్సింహా, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిమల్లాపూర్ కూడలిలో...**ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ధర్మేంద్ర, సత్య ప్రసాద్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా ప్రతినిధులు మహేష్, అజీమ్ పాషా, గిరి బాబు, రాజ్‌కుమార్, శేఖర్, రవి, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో** జరిగిన మరో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, గుండారపు శ్రీనివాసరెడ్డి, మల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రె శంకర్, ప్రధాన కార్యదర్శి రఘువరన్, నరేందర్, హనుమాండ్ల విజయ్, ప్రసాద్, బాలచందర్, సర్సింహ, గణేష్, మోహన్, నర్సింహ, బాబు, సతీష్ తదితరులు పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**మేడ్చల్ ఇందరానగర్‌లో** అంబేద్కర్‌భవన్ వద్ద డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎఐసిసి ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా పాల్గొని సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్, సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు బండి రమేష్, నక్క ప్రభాకర్‌గౌడ్, రవి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టరేట్‌లో** ఎస్సీ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, రీజనల్ ట్రాన్స్‌పోర్టు సభ్యుడు జైపాల్‌రెడ్డిలతో పాటు కీసర ఆర్డీవో రాజేష్‌కుమార్, ఎసిపి వెంకటరెడ్డి, ఉప్పల్ తహసీల్దార్ పూలేసింగ్, డిఆర్డీవో సాంబశివరావు, ఎస్టీ సంక్షేమ శాఖాధికారి పద్మజ తదితరులుకార్యక్రమంలో పాల్గొన్నారు.






**దుర్గానగర్‌లో..** వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భం గా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉమారాణి, భారతమ్మ, ఎస్ మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

**గౌతంనగర్ డివిజన్‌లో..** జయగిరి లక్ష్మి నరసింహస్వామి నగర్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల సునీ త, బిఆర్ఎస్ శ్రేణులు మేకల రాము యాదవ్, బద్దం పరశురాంరెడ్డి, వెంకన్న, మాజీ కార్పొరేటర్ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆనంద్‌బాగ్ చౌరాస్తాలో...**జరిగిన మరో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ నేతలు సతీష్‌కుమార్, సంపత్‌గౌడ్, లక్ష్మి కాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, సత్య మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

**నేరేడ్‌మెట్ డివిజన్‌లో...** జెజె నగర్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిజెపి శ్రేణులు



కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, ఆదిత్య, శ్యామ్, శర్మ, ప్రవేశ్, సాయి, అకరం సాయి. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడ్‌మెట్ అంబేద్కర్‌భవన్‌లో** ఎన్ న్యూస్, ఎస్సీ ఆర్‌పి సొసైటిల ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో జిఎం రమేష్, ఎఎస్ లక్ష్మణరావు, గంగాధర్ కృష్ణలకు దళిత సేవ పురస్కారాలు, జంగిలి శివకుమార్, కట్ట గణేష్, బదే సువర్ణలక్ష్మి, వై రాజు, యాదగిరి, వేణులకు అంబేద్కర్ సేవ పురస్కారాలు అందచేసారు.



# బడుగు వర్గాల సూరీడు బిఆర్

**ప్రజాపక్షం/వికారాబాద్ :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నివాళులు అర్పించారు. అంతకు ముందు కొటలగూడగ్రామంలో అంబేద్కర్ నూతన విగ్రహాన్నిఅవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కొండవిశ్వేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ దీపక్‌తివారి, ఎస్‌పి స్నేహమెహ్రా, అదనపుకలెక్టర్ ఉమాశంకర్, జెడ్పిసిఈఒ సుధీర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అనన్య, వైస్ చైర్మన్‌సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మ బంధువు, భారతరత్న డాక్టర్ బీంరావు అంబేద్కర్‌కు ఘననివాళులు అర్పించారు. అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ, దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు అంబేద్కర్ అని అన్నారు. దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు. అంటే దీనికి కారణం అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు మాత్రమే అని అన్నారు. అంబేద్కర్ కల్పించిన రాజ్యాం గం హక్కుల ద్వారా దేశంలో ప్రతి పౌరుడుకి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి చైర్మన్ రాంచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కోట్‌పల్లి:** మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న అబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివళులు అర్పించారు. అంబేద్కర్ అశయాలు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు స్మరించుకున్నారు.

**ధరూర్:** వికారాబాద్ నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంతోపాటు, కొండపూర్ కాలన్ గ్రామ సర్పంచ్ మాధవి యాదయ్య, మాజీ సర్పంచ్ పరమేష్ , గ్రామస్తులతో కలిసి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డు తూ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ప్రకారం సర్పం చ్ కావడం జరిగిందన్నారు. గ్రామంలో సమనత్వం, సమాజికతో ముందుకు వెళతామన్నారు. గ్రామంలోని అందరితో కలిసి గ్రామఅభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

**మర్పల్లి :** మండలంతో పాట్లు పట్లూర్ గ్రామంలో సర్పంచు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతిని నిర్వహించారు.

**మోమిన్‌పేట్:** మండల కేంద్రంతోపాటు గ్రామల్లో యువజన సంఘాలు, యూత్ అధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతిని జరుపుకున్నారు.

**రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసిన స్పీకర్**

'అరైవ్–అలైవ్' కార్యక్రమంలో భాగంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, జిల్లాకలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్‌పితో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాం



గం, రవాణశాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని అబేద్కర్ చౌరాస్తాలోని భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తామని అధికారులతో కలిసి రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమానికి స్పికర్ పాల్గోని మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపరాదని అన్నారు. మారుమూల ప్రాంతాల వరకు ట్రాపిక్‌పై అవగాహన కల్పించాలన్నారు.

కలెక్టర్ దీపక్‌తివారీ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా ప్రతి పౌరుడు క్రమశిక్షణ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై సామాజిక చైతన్యం తీసుకురావడంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొనాలని కోరారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనన్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్,జగ్జీవన్‌రామ్,జ్యోతిబాపూలే విగ్రహాల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/చర్లపల్లి:** చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.అనంతరం సంఘం ప్రతినిధులతో కలసి నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్లు శ్రీదేవి, సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మాజీ ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె జనార్ధన్, జె సత్తిరెడ్డి,రుద్రగోని రాంచందర్‌గౌడ్, కె నర్సింగ్‌రావు, డి గిరిబాబు, కె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు సిపిఐ నాయకుల ఘన నివాళి



**ప్రజాపక్షం/జవహర్ నగర్:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జవహర్‌నగర్ లోని మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ మాట్లాడుతూ, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దర్శనం యాదగిరి సిపిఐ కాప్రా మండల కార్యదర్శి చిలుముల మల్లేష్, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి అంబాల ఎల్లయ్య, మండల అధ్యక్షులు కోదాసు జయమ్మ, మహిళా సమైక్య అధ్యక్షురాలు, డి.మల్లికతో పాటు సిపిఐ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా పోరాటాలు సాగించాలని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశా రు.



## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం /వికారాబాద్ :** జిల్లాకేంద్రంలోని వ్యవసాయమార్కెట్ కమిటీ కార్యాలయంల ముందు మార్కెట్ కమిటి చైర్మన్‌శ్రీనివాస్ ముదిరాజు ఆధ్వర్యంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని రైతులకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు స్పీకర్ ప్రసాద్‌కుమార్ భార్య శైలజమ్మ జ్ఞాపకార్థం, చలి వేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ అనన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజల అవసరాల నిమిత్తం ఎండాకాలం ప్రజలకు చల్లని తాగునీరు అందించడం మంచి సేవా కార్యక్రమం అన్నారు. మార్కెట్ కమిటి పాలకవర్గాన్ని అభినందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మొత్తం మూడు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్‌మల్లేశం, సెక్రటరి షాసియొద్దిన్, రాజునాయక, పాపిరెడ్డి, విజయ్,నరేందర్, ఇమ్రన్, తదితరులు పాల్గొన్నారు.



## కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సంస్థ చైర్మన్ బాలభాస్కర్‌రావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ పితామహు డు అని, ఆయన సేవల గూర్చి కొనియాడారు. సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీందర్ ప్రసగించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రత్తయ్య, మేజిస్ట్రేట్ ప్రశాంతి, బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపి ఈటల

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలను చైతన్య పరుచడం సంతోషంగా ఉందని, ఈ వారోత్సవాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం శామీర్‌పేటలోని ఆయన నివాసంలో శామీర్‌పేట స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శివప్రసాద్, ఫైర్ ఫైటర్ నాగిరెడ్డిలతో కలిసి వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణి, ఆస్థి నష్టాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని చెప్పారు. శామీర్‌పేట స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శివప్రసాద్ మాట్లాడుతూ 1944 ఎప్రిల్ 14న ముంబై ఓడరేవులో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో అమరులైన అగ్నిమాపక సిబ్బంది నివాళ్లర్పిస్తున్నామని చెప్పారు. ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడానికి జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఎప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ రవి



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** ఉమ్మడి శామీర్‌పేట మండలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి లక్ష్మాపూర్, మూడుచింతలపల్లి, ఆద్రాస్‌పల్లి, అనంతారం, తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. లాల్‌గడిమలకపేటలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, మాజి ఎంపిటిసి పొరుపల్లి నాగరాజు, మాజి సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు. కేశవరంలో వార్డు కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఎఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాంగౌడ్, సిపిఐ కార్యదర్శి తప్పెట్ల రాములుగౌడ్, నరేందర్‌గౌడ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

**అలియాబాద్ మున్సిపల్‌లో..**అలియాబాద్ మున్సిపల్‌లో చైర్ పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని అంబేద్కర్‌కు ప్రత్యేక నివాళులర్పించారు. లవ్ అలియాబాద్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్ పర్సన్ కన్‌రెడ్డి మాలతి మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కమఠం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట డివిజన్‌లో..** శామీర్‌పేట డివిజన్‌లో దేవరయాంజాల్‌లో జిల్లా ఆర్‌టిఎ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తూంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ మందాయిపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పరీక్షల్లో తప్పాననే మనస్తాపంతో యువకుడి అదృశ్యం

**ప్రజాపక్షం/జవహర్ నగర్ :** ఇంటర్ పరీక్షల్లో తప్పాననే మనస్థాపంతో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకు వెళ్ళి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదులు తెలిపిన కథనం ప్రకారం, జవహర్ నగర్ లోని ముత్తుస్వామి కాలనీలో పాత్లవత్ గోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. గోపాల్ కుమారుడు శ్రీ చరణ్ (17) ఇసిఐఎల్ లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో శ్రీ చరణ్ మూడు సబ్జెక్టుల్లో తప్పాడు. దీంతో మనస్థాపం చెందిన శ్రీచరణ్ ఈ నెల 12న ఇంట్లో ఎవరికి చెప్పకుండ బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ప్రజాపక్షం/చర్లపల్లి:** బైకు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేస్2లోని జయశంకర్ విగ్రహం వద్ద గోల్ల సురేంద్ర(32) టీ తాగి తన జూపిటర్(టిజి 08 ఏ 9152) వాహనంపై సిపెట్ కాలేజ్ రోడ్ వైపు వెళ్తున్నాడు.అదే సమయంలో సురానా చౌరస్తా నుండి చక్రీపురం వైపు అతి వేగంగా,సురక్షితంగా నడుపుతూ తన పల్సర్(ఏపి 37 డిఎస్ 5708)వాహనంతో సురేంద్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.వనమాల వీరేంద్ర పోలీసులకు సమాచారం అందించగా గాంధీ ఆసుపత్రికి తరలించడంతో ఆసుపత్రి డాక్టర్ పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.దీంతో చేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

